క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలి

కాసిపేట, ఆగస్టు 17 : సోమగూడెం భరత్ కాలనీ క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని క్రీడాకారులు, వాకర్స్ కోరారు. సోమగూడెం క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ గ్రౌండ్‌లో సరైన సౌకర్యాలు లేక ఇక్కడికి వచ్చేవారు ఇబ్బందులకు గురవుతున్నారని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేకు, ప్రభుత్వ అధికారులకు, సింగరేణి జీఎంకు కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వాకర్స్ సంకే రవి, మద్దెల బానేశ్, అజ్మీర శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, లకావత్ రాజేష్, శివ కుమార్, తులసిరాం, సాయి కుమార్, రమేష్, కిరణ్, అశ్విన్, చందర్, శేఖర్ క్రీడాకారులు,వాకర్స్ పాల్గొన్నారు.

ఏవో బాధ్యతల స్వీకరణ

కాసిపేట, ఆగస్టు 17 : కాసిపేట మండల వ్యవసాయాధికారిగా చల్ల ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పని చేసిన దేవులపల్లి వందన మెదక్ జిల్లాలోని కౌడిపల్లి డివిజన్‌కు పీఏ ఏడీఏగా బదిలీపై వెళ్లగా మంచిర్యాల జిల్లాలోని లక్షేట్టిపేట నుంచి బదిలీపై వచ్చిన చల్ల ప్రభాకర్ కాసిపేట ఏవోగా బాధ్యతలు స్వీకరించారు.

కుక్కల దాడిలో దుప్పి మృతి

వేమనపల్లి, ఆగస్టు 17 : ఊరకుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతిచెందిన ఘటన శనివారం జిల్లెడ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. మేత కోసం గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతానికి అనుకుని ఉన్న నీలగిరి తోట వైపు దుప్పి వచ్చింది. దీంతో దుప్పిని గమనించిన ఊర కుక్కలు ఒక్కసారిగా దుప్పిపై దాడి చేయగా తప్పించుకుని గ్రామ శివారులోని పంట పొలాల్లోకి వచ్చింది. వెంబడించిన కుక్కలను గ్రామస్తులు తరిమికొట్టారు. దుప్పికి గాయాలు కావడంతో వెంటనే అటవీ శాఖ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. అటవీ అధికారులు స్థానికంగా లేకపోవడంతో గాయాలపాలైన దుప్పి మృతిచెందింది. అనంతరం జిల్లెడ సెక్షన్ ఆఫీసర్ రాందాస్, బీట్ అధికారి శంకర్‌లు వెటర్నరీ డాక్టర్‌తో పోస్టుమార్టం నిర్వహించి దుప్పిని అడవిలో ఖననం చేశారు.

పీఆర్‌టీయూ(టీఎస్) కార్యవర్గం ఎన్నిక

దండేపల్లి, ఆగస్టు 17 : దండేపల్లి మండల పీఆర్‌టీయూ(టీఎస్) నూతన కార్యవర్గాన్ని శనివారం మండల కేంద్రం లో జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రావణవేణి రవి, ప్రధాన కార్యదర్శిగా మల్యాల మల్లేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా యా గండ్ల గంగన్న, మహిళా ఉపాధ్యాక్షుడుగా రజిని, కార్యదర్శిగా రామరాజు, మహిళా కార్యదర్శిగా జయప్రదలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రాసపెల్లి రవి,సహాయ అధికారిగా కొండు జనార్ధన్ వ్యవహరించారు.

లక్షెట్టిపేట ఏవో బదిలీ

లక్షెట్టిపేట,ఆగస్టు 17: లక్షెట్టిపేట మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్ కాసిపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంతకాలం నెన్నెల మండలం ఏవోగా పనిచేసిన శ్రీకాంత్ శనివారం కార్యాల యంలో నూతన వ్యవసాయ అధికారిగా పూర్తి బాధ్యతలు స్వీక రించారు.

గురుకుల పాఠశాలల సందర్శన

చెన్నూర్, ఆగస్టు 17 : చెన్నూర్ పట్టణంలోని పలు గురుకుల పాఠశాలలను మున్సిపాలిటీ కమిషనర్ గంగాధర్ శనివారం అకస్మికంగా సందర్శించారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. గురుకుల పాఠశాలల్లోని మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటరీ ఇన్సిపెక్టర్ రాజ్‌కుమార్, వార్డు ఆఫీసర్ శ్రావణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చెన్నూర్, ఆగస్టు 17: ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య విధాన పరిషత్ డీటీహెచ్చ్ఎస్ కోటేశ్వర్ అన్నారు. చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానతో పాటుగా నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల దవాఖాన భవనాన్ని శనివారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే దవాఖానలోని రికార్డులను పరిశీలించారు.

కోల్‌కతా ఘటనపై హోరెత్తిన నిరసనలు

మంచిర్యాలలో ర్యాలీ తీస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, వైద్య విద్యార్థులు

చెన్నూర్ : కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్, ఆగస్టు 17: వైద్య సేవలు అందిస్తున్నా వైద్యుల రక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పాడాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు స్పష్టం చేశారు. ఇండియా మెడికల్ ఆసోసియేషన్ కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సిర్పూర్ (టీ)లో..

సిర్పూర్(టీ), ఆగస్టు 17 : సిర్పూర్(టీ) సామాజిక దవాఖానలో వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్యులు జోగేందర్, హెడ్ నర్స్ శ్రీదేవి, మరియు వైద్యసిబ్బంది సులోచన, ఎలిజబెత్‌రాణి, విక్టోరియా, మరియు పారామెడికల్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం, ఆగస్టు17 : మండలంలోని యువకులు గిరివెల్లి గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో హత్యకు గురైన వైద్యురాలు మౌమితకు నివాళులు అర్పించారు.

ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఆగస్టు 17: జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్యులు, మెడికోలు, ప్రైవేట్ వైద్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలికి ఇంత దారుణమైన సంఘటన జరగడం ఘోరమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేష్, సత్యనారాయణ శ్రీనివాస్, లక్ష్మి, ఉషారాణి, అన్సారీ, ఆర్ఎంపీల సంఘం జిల్లా నాయకులు రూపునర్ రమేశ్, అజయ్ కుమార్, ఉన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, ఆగస్టు17: దండేపల్లి మండల కేంద్రంలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలు చేశారు. దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్షేట్టిపేట: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేట్ దవాఖానల వైద్యులు సిబ్బంది

కెరమెరిలో..

కెరమెరి, ఆగస్టు 17: జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం సంఘటనపై దేశవ్యాప్తంగా నిరసన తెలపాలని ఐఎంఏ వైద్యులు ప్రకటించారు. దీంతో మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీలు సైతం దవాఖానలు బంద్ చేసి నిరసన తెలిపారు.

పెంచికల్ పేట్‌లో..

పెంచికల్ పేట్, ఆగస్టు 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అత్యవసర వైద్య సేవలు మినహా ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, ఆగస్టు 17: చెన్నూర్ పట్టణంలో రైసింగ్ సన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు శనివారం కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఖాజా ఖంరోద్దిన్, ప్రధానోపాధ్యాయుడు రవి కిరణ్, ఉపాధ్యాయులు రాజేశ్, రఘు, రాజశేఖర్, సంతోశ్, అన్వర్, సునీత, మనీషా పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల,ఆగస్టు17: నెన్నెల ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల పట్ల జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలన్నారు.

హాజీపూర్‌లో..

హాజీపూర్, ఆగస్టు 17 : మండలంలోని వేంపల్లిలోని ఎస్ఆర్‌కేఎం నర్సింగ్ కళాశాల విద్యార్థులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. కోల్‌కత్తాలో పీజీ వైద్య విద్యార్థిని పై అత్యాచారం, హత్యకు నిరసన వ్యక్తం చేస్తు ఈ ఘటనకు పాల్పడిన నిందుతులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పోటు తిరుపతి రెడ్డి, ప్రిన్స్‌పల్ ప్రేమ్‌కుమార్, నర్సింగ్ విద్యార్థులు, టీటీసీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి, ఆగస్టు17: మందమర్రిలోని పాత బస్టాండ్‌లో గల అమరవీరుల స్తూపం వద్ద శనివారం ఆర్ఎంపి, పీఎంపీ వైద్యులు కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్,మల్లే శం,మెరుగు సత్యం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హాజీపూర్, ఆగస్టు 17 : మండంలోని పడ్తన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్ చొక్కారాంనగర్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల తెలిపారు. ఈ అభివృద్ధి పనులను సోమవారం 19వ తేదీన ఉదయం 10.30గంటలకు భూమి పూజ, శంకుస్థాపనకు శ్రీహన్మాదీక్ష పీఠం, విజయవాడకు చెందిన దుర్గా ప్రసాద్ స్వామీజీ, ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

ఓటరు జాబితాపై వీసీ

వీసీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 17 : హైదరాబాద్ నుంచి ఓటరు జాబితా పై శనివారం ఇంటింటా సర్వే నిర్వహణపై రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో 2 దశలలో 20 నుంచి 28వ తేదీ వరకు ప్రీ రివిజన్ యాక్టివిటీస్, 29 నుంచి రివిజన్ యాక్టివిటీస్ నిర్వహించాలని, మొదటి 30 రోజులలో ఇంటింటి సర్వే నిర్వహించి 18 సంవత్సరాలు వయసు నిండిన వారిని జాబితాలో నమోదు చేయడంతో పాటు ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీలోగా ఇంటింటా సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉండేలా చూడాలని తెలిపారు.

ఆర్టీసీ కార్గోలో రాఖీ స్పెషల్ కౌంటర్

రాఖీ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న డీఎం జనార్ధన్

మంచిర్యాలటౌన్, ఆగస్టు 17 : రాఖీపౌర్ణమి సందర్భంగా మంచిర్యాల ఆర్టీసీ కార్గో సెంటర్‌లో స్పెషల్ రాఖీ కౌంటర్‌ను డిపో మేనేజర్ జనార్ధన్ శనివారం ప్రారంభించారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు పంపించుకునేందుకు వీ లుగా బస్టాండులో స్పెషల్ రాఖీ కౌంటర్‌ను ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని డీఎం కోరారు. రా ష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా రూ. 50 చార్జీతో రాఖీలను పంపించవచ్చునని, ఇతర రాష్ట్రాలకు పంపాలనుకునే వారు రూ. 60 చెల్లించాల్సి ఉం టుందన్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవపాల, లాజిస్టిక్ ఇన్‌చార్జి ఎస్ఏరావు, లాజిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మహేశ్ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చింతలమానేపల్లి, ఆగస్టు 17 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎపిఓ గోవదర ఆర్ఐ విజయ్, జాఫర్, నాయకులు ధోని శ్రీశైలం, తిరుపతి గౌడ్, తుకారాం, సుశీల్, నానాజీ, మురళీ, మహేదర్ గౌడ్, బాలాజీ, పవన్, మోహన్, రమేష్ ఉన్నారు.

ఆర్టీసీ అద్దెబస్సు చార్జీల్లో 10 శాతం రాయితీ

మంచిర్యాలటౌన్, ఆగస్టు 17: శ్రావణమాసం సందర్భంగా శుభకార్యాలు, పెళ్లిళ్లు, విహార యాత్రల కోసం ఆర్టీసి బస్సును అద్దెకు తీసుకుంటే చార్జీలో 10 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ జనార్ధన్ తెలిపారు. పల్లెవెలుగు బస్సులను కిలోమీటరుకు రూ. 68 చొప్పున ఇవ్వడం జరుగుతుందని, 200 కిలోమీటర్ల కనిష్టం దూరం ఉండాలని తెలిపారు. ఎక్స్ ప్రెస్ బస్సులను కిలోమీటరుకు రూ. 69, కనీస దూరం 200 కిలోమీటర్లు, సూపర్ లగ్జరీ బస్సులకు కిలోమీటరుకు రూ. 65, కనీసం దూరం 300 కిలోమీటర్లు, ఏసీ బస్సులు కిలోమీటరుకు రూ. 84, కనీస దూరం 400 కిలోమీటర్లుగా నిర్ణయించడం జరిగిందన్నారు.

గూడెం గుట్టలో శ్రావణ సందడి

వ్రతం ఆచరిస్తున్న భక్తులు

దండేపల్లి, ఆగస్టు17: మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రావణ శుద్ధ త్రయోదశి సందర్భంగా శనివారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే ఆలయంలో 102 జంటలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు.

జీఎంను కలిసిన రామచంద్రమిషన్ అభ్యాసులు

జీఎం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న రామచంద్రమిషన్ అభ్యాసులు

రెబ్బెన, ఆగస్టు 17: బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి జీఎం కార్యాలయంలో శనివారం బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ ను శ్రీ రామచంద్ర మిషన్ గోలేటి ఆశ్రమం అభ్యాసకులు మార్యద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేసినట్లు ప్రిసిప్టర్ బ్రహ్మానందం తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దహెగాం యువకులు

దహెగాం, ఆగస్టు 17 : మండల కేంద్రంతో పాటు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దహెగాంకు చెందిన యువకులు శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా మండల కేంద్రంలో రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్లు నిర్మించాలని కోరుతు వనతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు భీమనాదుల విగ్నేశ్వర్, సిద్దుగౌడ్,ు పదీప్, మల్లేష్, రాకేష్, ప్రదీప్‌కుమార్, సుమిత్, బాబాజీ, వెంకటేష్, సంజీవ్, మహేష్, రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 17 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాల యాలలో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఈ నెల 31వ తేదీ, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అక్టోబర్ 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఆగస్టు 17: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దస్నాపూర్, జనకాపూర్ 3, 4 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న నవీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగ్‌రావు, పంచాయితీ రాజ్ డీఈ, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నిర్మూలనకు కార్డెన్ సర్చ్

శ్రీరాంపూర్, ఆగస్టు 17 : నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటీ కాంటాక్ట్, కార్డెన్ సర్చ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని కృష్ణాకాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్స్, కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. పోలీసులు ఇంటింటా సోదాలు చేసి అనుమతి పత్రాలు లేని వాహణాలు పట్టుకున్నారు.

సిర్పూర్(టీ) ఎస్ఐగా కమలాకర్

సిర్పూర్(టీ), ఆగస్టు 17 : సిర్పూర్(టీ) మండల నూతన ఎస్ఐగా ఎం. కమాలాకర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు సిర్పూర్(టీ) ఎస్ఐగా విధులు నిర్వహించిన దీకోండ రమేశ్ ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల కార్యవర్గం

కౌటాల, ఆగస్టు 17 : మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల కార్యవర్గాన్ని శనివారం మండలంలోని కేజీబీవీలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షురాలుగా శిరీష, అధ్యక్షురాలుగా పవిత్ర, ఉపాధ్యక్షుడిగా లుల్లాజీ, ప్రధాన కార్యదర్శులుగా దేవన్న, లాలాజీ, సహాయ కార్యదర్శిగా రవి కుమార్, కోశాధికారిగా విజయ, అధికార ప్రతినిధిగా భువనేశ్వరి, మీడియ ప్రతినిధిగా సుమన్‌లతో పాటు సలహాదారులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఒకరిపై కేసు నమోదు

దహెగాం, ఆగస్టు 17 : గుడుంబా తయారు చేస్తున్న తహత్తిని గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తమకు రెడ్డి శ్రీనివాస్ గుడుంబా తయారు సేస్తున్నాడనే సమాచారం మేరకు అతని ఇంటి వద్దకు వెళ్లి సోదాలు నిర్వహించగా గుడుంబాతో పాటు బెల్లం పానకం ఉందన్నారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

దండేపల్లిలో

దండేపల్లి, ఆగస్టు17 : మండలంలోని ముత్యంపేటకు చెందిన కొండ నరేశ్‌ను రిమాండ్ చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...నరేశ్‌పై గతంలో పలు కేసులు నమోదు కావడంతో పాటు 2021లో రౌడీషీటర్ కూడా ఓపెన్ చేశామని, అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం, పైగా ఇటీవల నెల్కివెంకటాపూర్‌లో జరిగిన భూ వివాదంలో తలదూర్చడంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేశామన్నారు.

కౌటాల ఎంఈవోగా రమేశ్

కౌటాల, ఆగస్టు 17 : కౌటాల మండల విద్యాధికారిగా బెజ్జూర్ ఎంఇఓ రమేష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఇఓగా ఉన్న సోమయ్య ఆదిలాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో బెజ్జూర్ ఎంఇఓ రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తానని ఆయన తెలిపారు.

పాఠశాలలను పరిశీలించిన డీఈవో

చెన్నూర్ రూరల్, ఆగస్టు 17: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. మండలంలోని ఆస్నాద్ జిల్లి పరిషత్ సెకండరీ పాటశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను, మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ఉన్న సౌకర్యాలను ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగ చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంచాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కన్నెపల్లి, ఆగస్టు 17 : కన్నెపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నెపల్లి, నాయకునిపేట సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు.

మంచిర్యాలటౌన్, ఆగస్టు 17: మంచిర్యాల పట్టణంలోని ఏసిసి 33/11కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

సీఎంపీఎఫ్ రికార్డుల పరిశీలన

రెబ్బెన, ఆగస్టు 17: బెల్లంపల్లి ఏరియాలో శనివారం సీఎంపీఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి చిరంజీవి పర్యటించి సీఎంపీఎఫ్ రికార్డులు పరిశీలించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పేర్కొన్నారు. ఖైరిగూడ ఓసీపీ వద్ద ఒప్పంద ఉద్యోగుల రికార్డులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, సీనీయర్ పర్సనల్ అఫీసర్ శ్రీనివాస్, ప్రశాంత్‌లతో పాటు పలువురు ఉన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 17: అధికారంలోకి రాగానే డిసెంబర్ 9నే రెండు లక్షల రుణమాఫీ అని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల క్రిష్ణమూర్తి విమర్శించారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని, ఎన్నికల ముందు బేషరతుగా రుణమాఫీ అన్న కాంగ్రెస్, ఇప్పుడు రేషన్ కార్డు అని, కుటుంబానికి ఒక్కరని నిబంధనలు పెడుతూ, ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు.

దరఖాస్తులు చేసుకోవాలి

వేమనపల్లి, ఆగస్టు 17 : మండలంలోని అన్ని గ్రామాల్లో రూ. 2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతులు వ్యవసాయా శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఏవో వీరన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

డ్రైడే కార్యక్రమం

కన్నెపల్లి, ఆగస్టు 17 : భీమిని మండలంలోని మల్లీడిదుబ్బగూడెం గ్రామంలో శనివారం వైద్య సిబ్బంది డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.

అవయవదానం కేసు కొలిక్కి..?

నేడో, రేపో మీడియా ముందుకు నిందితులు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 17: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని టెకుమట్ల గ్రామానికి చెందిన రేవెళ్లి శ్రీకాంత్ ఈ నెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైనాయి. దీంతో కుటుంబ సభ్యులు మంచిర్యాల, కరీంనగర్ దవాఖానకు తీసుకెల్లారు. అక్కడి నుంచి హైదరాబాద్ కామినేని దవాఖానకు తీసుకవెళ్లగా అక్కడి వైద్యులు 24గంటలు వైద్యం అందించి బ్రెయిన్ డెడ్ అయినట్లు వెల్లడించారు. శ్రీకాంత్ అవయవాలను దానం చేయాలని వైద్యులు సూచించినట్లు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా అవయవదానం పేరుతో శ్రీకాంత్ అవయవాలను అమ్ముకొని రూ.లక